షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక





సంపుటి : 1 సంచిక : 241 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ ఆదివారం 18 ఆగస్టు 2024 పేజీలు 8 : వెల 3/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 240 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Wednesday 31 july 2024 PAGES : 8 PRICE : 3/-



# గులాబీలో ఆపరేషన్?

- కాంగ్రెస్, విపక్ష బీఆర్ఎస్ మధ్య టామ్ అండ్ జెర్రీ హోరాహోరీగా పోరాటం
- సీఎం రేవంత్‌రెడ్డి ఆపరేషన్ ఆకర్ష్ 2.0 ప్రారంభించేందుకు కసరత్తు
- బీఆర్ఎస్‌కు ప్రతిపక్ష హోదా లేకుండా చేయాలనే ఏకైక టార్గెట్‌తో ఆపరేషన్ ఆకర్ష్ చేపట్టిన కాంగ్రెస్?
- ఎమ్మెల్యేలు జారిపోకుండా చూసుకునే బాధ్యతను ట్రబుల్ షూటర్ హరీశ్ రావుకు అప్పగింత
- హరీశ్ రావు భరోసాతో అటూ ఇటుగా ఉన్న ఎమ్మెల్యేలు సైతం కారులోనే కొనసాగతామని చెప్పినట్లు తెలుస్తోంది



హైదరాబాద్

తెలంగాణ రాజకీయాల్లో అధికార కాంగ్రెస్, విపక్ష బీఆర్ఎస్ మధ్య టామ్ అండ్ జెర్రీ పోరాటం హోరాహోరీగా కొనసాగుతోంది. విదేశీ పర్యటన నుంచి తిరిగొచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి ఆపరేషన్ ఆకర్ష్ 2.వా ప్రారంభించేందుకు కసరత్తు చేస్తుండగా, సీఎం వలకు ఎవరూ చిక్కకుండా? ఎమ్మెల్యేలను కాపాడుకోడానికి బీఆర్ఎస్ ఎత్తుగడలు వేస్తోంది. ఎల్‌బీ నగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి కుమారుడి వివాహానికి దాదాపు ఎమ్మెల్యేలందరికీ ఆహ్వానం అందింది. ఈ వివాహం కోసం బాలి వెళ్లిన బీఆర్ఎస్ శాసనసభ్యులతో ట్రబుల్ షూటర్ హరీశ్ రావు కూడా జాయిన్ అయ్యారు బీఆర్ఎస్‌కు ప్రతిపక్ష హోదా లేకుండా చేయాలనే ఏకైక టార్గెట్‌తో ఆపరేషన్ ఆకర్ష్ చేపట్టిన కాంగ్రెస్? - మిగతా3లో



## అమెరికా స్టోర్‌లో కాల్పులు.. భారత సంతతి వ్యక్తి మృతి

- స్టోర్‌లో దోపిడీకి ప్రయత్నించిన యువకుడు గన్‌తో కాల్పులు
- కాల్పుల్లో తీవ్రంగా గాయపడిన పటేల్‌ను రెండు హాస్పిటల్స్‌కు తరలించినప్పటికీ ఫలితం లేకపోయింది.



## గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి

- మంత్రి పొన్నం ప్రభాకర్
- ఉత్సవాలకు ప్రశాంత వాతావరణం కల్పించాలి
- బాధ్యతాయుతంగా పని చేయాలి
- అందరు సమన్వయంతో పనిచేయాలి
- గతంలో జరిగిన లోటుపాట్లు పునరావృతం కాకుండా చూసుకోవాలి

హైదరాబాద్

వచ్చేనెల7 తేదీ నుండి నిర్వహించు గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో ఘనంగా జరిగేలా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్ - మిగతా3లో

# 2029లో ప్రధాని రాహుల్ గాంధీనే

- ప్రజలకు చేరువయ్యేందుకు సోషల్ మీడియా బలమైన సాధనం
- పార్లమెంట్ ఎన్నికల్లో నరేంద్ర మోడీ మీడియా సంస్థలను మూసివేశారు
- కానీ సోషల్ మీడియాని ఆపలేకపోయారు
- ప్రతి గ్రామానికి, ప్రతి వార్డుకు ఒక సోషల్ మీడియా సోల్జర్‌ని నియమించాలని నేతలకు పిలుపు
- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



సూర్యాపేట:

2029 పార్లమెంట్ ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధాని కావడాన్ని ఎవ్వరూ ఆపలేరని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, నేత కష్టపడి పని చేసి ఆ దిశగా కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసే ప్రతి కార్యక్రమాన్ని సోషల్ మీడియాలో ప్రచారం చేయాల్సిన బాధ్యత సోషల్ మీడియా సోల్జర్స్‌పై ఉందని ఆయన చెప్పారు. తాను - మిగతా3లో



## 43 మంది డాక్టర్లపై మమత సర్కార్ బదిలీ వేటు

- ఆరోగ్య శాఖ నుంచి డాక్టర్ల బదిలీ నోటిఫికేషన్ వెలువడిన వెంటనే వైద్యవర్గాలు, విపక్ష పార్టీల నుంచి విమర్శలు
- ఏకకాలంలో పెద్దఎత్తున వైద్యులను బదిలీ చేయడం ప్రభుత్వ ప్రతీకార ధోరణికి నిదర్శనం
- నిరసన ఉద్యమంలో పాల్గొన్నందుకు శిక్షగానే 43 మంది వైద్యులను బదిలీ చేశారని యూడీఎఫ్ఏ ఆరోపణ

# రేవంత్ బీజేపీలో చేరడం ఖాయం



- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- రుణమాఫీకి రూ.40వేలకోట్లు కావాలని రేవంత్ చెప్పారు..
- ప్రధానమంత్రి మోడీ అంటే ఎందుకు భయమో
- రేవంత్ రెడ్డి తదుపరి రాజకీయ మజిలీ బీజేపీనే
- ప్రతి ఒక్క రైతుకి రుణమాఫీ అయ్యేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం
- రుణమాఫీకి రూ.40వేలకోట్లు కావాలని రేవంత్ చెప్పారు..
- రెండురోజుల అనంతరం రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు

హైదరాబాద్

ఇంటింటికి తిరిగి రుణమాఫీ పై వివరాలు సేకరిస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కలెక్టర్ల దగ్గర వివరాలు, వినతులు సమర్పిస్తాం. ప్రతి నియోజకవర్గంలో వివరాల సేకరణ కోసం ఒక ఇన్చార్జిని నియమిస్తాం. ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్ర వ్యాప్త ఆందోళన నిర్వహిస్తామని అన్నారు. ప్రధానమంత్రి మోడీ అంటే ఎందుకు భయమో దానికి అసలు కారణాన్ని రేవంత్ రెడ్డి ఈ మధ్యనే తన సన్నిహితులు వద్ద బయట పెట్టుకున్నారు. రేవంత్ రెడ్డి తదుపరి రాజకీయ మజిలీ బీజేపీనే. త్వరలోనే రేవంత్ రెడ్డి బీజేపీలో తన బృందంతో చేరడం ఖాయం. నేను పుట్టింది - మిగతా3లో

## సింగరేణిని ఇతర రంగాల్లో విస్తరించాలి



- భవిష్యత్ ప్రణాళికలు, అభివృద్ధిపై డిప్యూటీ సీఎం భట్టి సమీక్ష
- పెట్రోల్, డీజిల్, బొగ్గు వంటి సాంప్రదాయ ఇంధన వనరులకు కాలం చెల్లుతోంది
- భవిష్యత్ అంతా విద్యుత్ బ్యాటరీలే కేంద్రంగా మారబోతున్నాయి
- సింగరేణి సంస్థ తన మనుగడను కొనసాగిస్తూ ఆస్తులను, సంపదను సృష్టించుకోవాలి

హైదరాబాద్

సింగరేణి ఇతర మైనింగ్ రంగాల్లో విస్తరించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులకు సూచించారు. అంబేద్కర్ సచివాలయంలో సంస్థ భవిష్యత్ ప్రణాళికలు, - మిగతా3లో



## పలు దేశాల్లో మంకీపాక్స్ కలకలం

- దేశంలో పరిస్థితిపై కేంద్రం సమీక్ష..!
- ఆఫ్రికా దేశాల్లో మంకీపాక్స్ అధికంగా తీవ్రత
- అన్ని దేశాల్లో కలిపి ఇప్పటివరకు 15,600 మందికి సోకిన వైరస్
- అప్రమత్తమైన భారత్.. ముందస్తు చర్యలు

# అజింపేట బిజెపి గ్రామ శాఖ ఎన్నిక

**బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులుగా నిమ్మల ఈశ్వర్ గౌడ్**



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి ఆగస్టు 17:** అడ్డ గూడూరు బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు నసుబోతు సైదులు దేశాల మేరకు అజీంపేట బిజెపి మండల నాయకులు లింగాల నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో ఆజీంపేట బిజెపి గ్రామ శాఖ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అజీంపేట బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడిగా నిమ్మల ఈశ్వర్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఎన్నికైన ఈశ్వర్ గౌడ్ మాట్లాడుతూ బీజేపీ పార్టీ బలోపేతానికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తూ కృషి చేస్తానన్నారు. నా మీద నమ్మకంతో గ్రామ శాఖ అధ్యక్షుడు గా నియమించిన అడ్డ గూడూరు బిజెపి మండల పార్టీ అధ్యక్షులు నసుబోతు సైదులు మండల నాయకులు లింగాల నర్సింహా కు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యక్షులుగా లింగాల మల్లేష్ గౌడ్ ప్రధాన కార్యదర్శిగా కన్నెబోయిన లింగ స్వామి కోశాధికారిగా ఇటికాల యాదగిరి యువ మోర్చా అధ్యక్షులుగా కన్నెబోయిన రఘు ఉపాధ్యక్షులుగా కన్నెబోయిన నరేష్ ప్రధాన కార్యదర్శిగా నిమ్మల నవీన్ కుమార్ గౌడ్ కోశాధికారిగా కన్నెబోయిన మల్లేశం లను ఎన్నుకున్నారు

# వైద్యురాలిపై అత్యాచారం హత్య ఘటనపై మహాదేవ పూర్ ఆసుపత్రి సిబ్బంది నిరసన




**షణ్ముఖ వెలుగు మహాదేవ్ పూర్ ప్రతినిధి ఆగస్టు 17:** పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కోల్ కత్తా ఆర్ జి కార్ మెడికల్ కళాశాలలో డాక్టర్ గా విధులు నిర్వహిస్తున్న మౌమిత డెబనాథ్ పై కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు ఈనెల 8న జరిగిన సామూహిక అత్యాచారం హత్య ఘటనకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ పూర్ సామాజిక ఆరోగ్య కేంద్రం తీవ్రంగా ఖండించింది. దోషులను కఠినంగా శిక్షించాలని ముక్త కంఠంతో నినదించింది. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపు మేరకు శనివారం మహాదేవ పూర్ ఆసుపత్రిలో ఔట్ పేషెంట్ సేవలను నిలిపివేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ గంట చంద్రశేఖర్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్య డాక్టర్లు సిబ్బందిపై జరుగుతున్న దాడులను ఖండించారు. డాక్టర్ మౌమితపై జరిగిన దాడిలో దోషులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. అత్యవసర సేవలు మినహా సాధారణ అవుట్ పేషెంట్ సేవలను నిలిపి వేసినట్లు పేర్కొన్నారు. డ్యూటీ డాక్టర్ విద్యావతి మాట్లాడుతూ వైద్యులపై ఉద్యోగులపై జరుగుతున్న దాడులను అరికట్టాలి అని అన్నారు. మహిళల పట్ల జరుగుతున్న అమానవీయ దుశ్చర్యలపై చర్యలు తీసుకోవాలని అన్నారు. హెడ్ నర్సింగ్ ఆఫీసర్ వినయ కుమారి మాట్లాడుతూ ఆసుపత్రులలో మహిళలకు ఉద్యోగులకు రక్షణ కల్పించాలన్నారు. ఆసుపత్రి వైద్య ఆరోగ్య ఉద్యోగుల ప్రతినిధిగా ఐసిటిసి కౌన్సిలర్ గాదే రమేష్ మాట్లాడుతూ డాక్టర్ మౌమిత పై జరిగిన దాడిని తీవ్రంగా పరిగణించారు. దోషులను కఠినంగా శిక్షించాలని లేకుంటే ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని అన్నారు. ఆసుపత్రి నుండి శ్రీపాద రావు చౌక్ వరకు ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్లకార్డులతో నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ డాక్టర్ విద్యావతి నర్సింగ్ ఆఫీసర్స్ వినయ కుమారి బాలమణి స్రవంతి వెన్నెల సమత విజయలక్ష్మి తరుణ్ ఆస్పత్రిలో సేవలు అందిస్తున్న వివిధ విభాగాలకు చెందిన శానిటేషన్ సూపర్వైజర్ రాజబాబు లేబరేటరీ టెక్నీషియన్లు అన్నపూర్ణ,శ్రీనివాస్ ఎక్స్ రే టెక్నీషియన్ శ్రీనివాస్ ఐ సి టి సి కౌన్సిలర్ గాదె రమేష్ పేషంట్ కేర్ ప్రొవైడర్ మజీద్ ఆరోగ్య మిత్ర సంతోష్ డాటా ఎంట్రీ ఆపరేటర్ శివకుమార్ పారా మెడికల్ సిబ్బంది సానిటేషన్ వర్కర్లు తదితరులు నిరసన కార్యక్రమం లో పాల్గొన్నారు.

## కల్వకుంట్ల సుజిత్ రావు చంద్రిక ల వివాహ వార్షికోత్సవ వేడుకలు



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి ఆగస్టు 17**

టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు – చంద్రిక గార్ల వివాహ వార్షికోత్సవ సందర్భంగా మెట్ పల్లి లోని నివాసం లో కాంగ్రెస్ నాయకులు ఘనంగా కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పేదలకు అన్నదానం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి వాకిటి సత్యం రెడ్డి సీనియర్ నాయకులు కూన గోవర్ధన్ టీ పీసీసీ ఫిషర్ మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ జగిత్యాల జిల్లా సేవాదళ్ అధ్యక్షులు అందె మారుతీ కోరుట్ల అసెంబ్లీ ఎన్ ఎస్ యూ ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత్ కల్లెడ గంగాధర్ ఎండి జాఫర్, తోగిటి నాగరాజు ఎం డి మెహబూబ్ ఖాన్, మిట్ట పెల్లి మహేష్,బైండ్ల శ్రీకాంత్,నిమ్మల రాజు, ముద్దం ప్రశాంత్,అమ్ముల పవన్,ఎండీ మజ్జు,యండి అన్వర్,నిఖిల్ తదితరులు పాల్గొన్నారు

## అబద్ధపు మాటలు అసత్య ప్రచారపు పునాదులపై కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కింది - ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్...





**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఆగస్టు 17:** గండి మైసమ్మ చౌరస్తా లోని "దీ హైదరాబాద్ డిస్ట్రిక్ట్ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ లిమిటెడ్" బ్యాంక్ ముందు రైతు రుణమాఫీ పై ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ బౌరంపేట్ దుండిగల్ కి చెందిన రైతులు తమ నిరసన తెలిపారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ ఎన్నికల అనంతరం డిసెంబర్ 9 లోపు అందరికీ రుణమాఫీ చేస్తామని చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రెండు లక్షల రుణమాఫి చేశామని చెబుతూ రైతాంగాన్ని నట్టేటా ముంచిందని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఎద్దేవా చేశారు. బౌరంపేట్ దుండిగల్ ఈ బ్యాంక్ లో 632మంది రైతులు రుణం పొందితే కేవలం 14మంది రైతులకు 4.30లక్షలు మాత్రమే రుణమాఫీ అయ్యిందని మిగతా 618మంది రైతులకు 2.95కోట్ల రుణాలను మాఫీ చేయాలని లేని యెడల మోసపూరిత తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి భేషరతుగా రైతులకు క్షమాపణ చెప్పి గద్దె దిగాలని ఎమ్మెల్యే అన్నారు. రైతు భరోసా రాష్ట్ర వ్యాప్తంగా పత్తాకులేదన్నారు. రుణమాఫి డిసెంబర్ 9 నుండి ఆగస్ట 15లోగా తెలంగాణ రైతులందరికి రెండు లక్షల రుణమాఫి చేస్తానని మాయమాటలు చెప్పిన రేవంత్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి సంబందించి నియోజకవర్గ వ్యాప్తంగా కేవలం ఐదు శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట్ పాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి వైస్ చైర్మన్ వెంకటేష్, డైరెక్టర్లు భీమ్ రెడ్డి మహిపాల్ రెడ్డి జీతయ్య కృష్ణ సత్తిరెడ్డి ఈ. శ్రీనివాస్ జిహెచ్ఎంసి కార్పొరేటర్లు మున్సిపల్ కౌన్సిలర్లు నాయకులు రైతులు పీసరి నర్సిరెడ్డి భరత్ రెడ్డి బద్ధం శంకరయ్య పీసరి కరుణాకర్ రెడ్డి ఆకుల ఈశ్వరయ్య నాచారం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## శామీర్‌పేటలో కబ్జాకు గురైన పదెకరాల ప్రభుత్వ భూమి

**స్వాధీనం చేసుకున్న రెవెన్యూ అధికారులు**



**షణ్ముఖ వెలుగు మేడ్చల్ ప్రతినిధి ఆగస్టు 17:** నకిలీ డాక్యుమెంట్లు బాధితులను బెదిరింపులకు గురిచేస్తూ రెవెన్యూ అధికారులను మోసగిస్తూ కబ్జాకు గురైన పదెకరాల ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు స్వాధీనం పరుచుకున్నారు. శనివారం సాయంత్రం శామీర్‌పేట మండలం అలియాబాద్ గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 535 లో 10.04 ఎకరాల ప్రభుత్వ భూమి దాదాపు 100 కోట్ల పైగా విలువైన భూమిని బడా నాయకుల అండదండలతో ఓ భూ కబ్జాదారుడు కబ్జాకు పాల్పడ్డాడు. ఆ భూమికి ఎలాంటి సంబంధం లేని సేల్ డీడ్ నెంబర్ తో ఫ్లెక్సీ బోర్డులను ఏర్పాటు చేసి అందరినీ మోసగించడంతోపాటు రెవెన్యూ అధికారులను కూడా మోసగిస్తూ వచ్చాడు. కబ్జాకు గురైన 10 ఎకరాల స్థలాన్ని కాపాడాలంటూ బాధితులతో పాటు స్థానికులు అధికారులకు మొరపెట్టుకోవడంతో ఎట్టకేలకు స్పందించిన అధికారులు పూర్తి ఆధారాలను పరిశీలించుకున్న తర్వాత ప్రభుత్వ స్థలంగా ధ్రువీకరించారు. శనివారం సాయంత్రం అట్టి స్థలంలో ప్రభుత్వ భూమిగా సూచిక బోర్డును ఏర్పాటు చేశారు. రెవెన్యూ అధికారులు కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని కాపాడడంతో స్థానికులు బాధితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అత్యాచార ఘటనకు నిరసన గా కోరుట్ల ఐఎంఎ ఆధ్వర్యంలో ర్యాలీ




**షణ్ముఖ వెలుగు కోరుట్ల క్రైం ప్రతినిధి ఆగస్టు 17:** అత్యాచార ఘటనను ఖండిస్తూ దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోరుట్ల నర్సింగ్ హెూమ్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఇట్టి ర్యాలికి కాంగ్రెస్ పార్టీ తరుపున మద్దతుగా ర్యాలీలో పాల్గొన్నారు ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల అధ్యక్షులు కొంతం రాజం మచ్చ కవిత సౌగ్రబి నర్సయ్య అక్బర్ లక్ష్మీ నారాయణ సత్యనారాయణ విజయ్ కుమార్ వెంకటస్వామి దివాకర్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విప్ బీర్ల ఐలయ్య సమక్షంలో సాయి గూడెం కు చెందిన పలువురు కాంగ్రెస్ లో చేరిక




**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఆగస్టు 17:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం సాయి గూడెం గ్రామానికి చెందిన పలువురు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో శనివారం పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. సంవత్సరాల తరబడి గ్రామపంచాయతీ కావాలని సాయి గూడెం ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చినందుకు కాంగ్రెస్ పార్టీలో చేరుతునట్లు తెలిపారు. రానున్న స్థానిక ఎన్నికల్లో భాగంగా నూతనంగా ఏర్పడిన సాయి గూడెం గ్రామపంచాయతీలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. మైల శ్రీశైలం బీమగాని వెంకటేష్ తో పాటుపలూరు చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి ఆలేరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎంఎ ఎజాస్ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కో-ఆర్డినేటర్ నీలం పద్మ వెంకట స్వామి కట్టెగొమ్ముల సాగర్ రెడ్డి చింతలఫణి సునీత శ్రీనివాస్ రెడ్డి వల్లెపు ఉప్పలయ్య సాయిగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రమేష్ జ్ఞానేందర్ ప్రభు బొడ్డు మల్లేష్ ఉపేందర్ కృష్ణ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు రెవెన్యూ డివిజన్ కోసం కృషి చేయాలని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు వినతి



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఆగస్టు 17:** యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆలేరు ను రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని కోరుతూ అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో సిపిఐ రాష్ట్ర పార్టీ కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోసం తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హామీ ఇచ్చారని అఖిలపక్ష కమిటీ తెలిపింది. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష కమిటీ కన్వీనర్ పసుపు నూరి వీరేశం రాచకొండ జనార్ధన్ చెక్క వెంకటేష్ మొరిగాడి చంద్రశేఖర్ ఎండి సలీం బాంబే రవి కామిటికారి అశోక్ సముద్రాల సత్యం కెమిడి ఉప్పలయ్య కళ్లెపు అడవయ్య బి కుమార్ పంగ రవి మంచాల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## అత్యాచార ఘటనకు నిరసన గా ప్ల కార్డులతో నిరసన తెలిపిన వైద్య సిబ్బంది




**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి ఆగస్టు 17:** అడ్డ గూడూరు మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ సిబ్బందితో కలిసి ధర్నా నిర్వహించారు. ఇటీవల కలకత్తా ఆర్ జి కే మెడికల్ కాలేజీలో జూనియర్ డాక్టర్ పై జరిగిన అత్యాచారానికి నిరసనగా దేశవ్యాప్తంగా నిరసనలు జరుగుతున్న సందర్భంగా హాస్పిటల్ సిబ్బంది మాకు న్యాయం కావాలి అంటూ నినాదాలతో హాస్పిటల్ ఆవరణ లో పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలంటూ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయం కావాలంటూ ప్ల కార్డులు పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రమణారెడ్డి ఫార్మాసిస్ట్ పవన్ ఎఎన్ఎం లు సిహెచ్ జ్యోతి మేరీ జి లలిత కుమారి ఏ రమ మరియ రాణి వెంకటరమణ విజయ గీత ఎమ్ఎల్ హెచ్ పి మౌనిక సైదులు అశోక్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## బ్రాహ్మణ పల్లి పాఠశాలలో ముందస్తు రక్షా బంధన్ వేడుకలు



**షణ్ముఖ వెలుగు మహాదేవ్ పూర్ ప్రతినిధి ఆగస్టు 17:** మహాదేవ్ పూర్ మండలంలోని బ్రాహ్మణ పల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో రక్షా బంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాచర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ అన్నా చెల్లెలు అనుబంధానికి ఈ రక్షాబంధన్ పండుగ ఓ చిహ్నం మని ప్రపంచంలో సోదర సోదరీమణులు అత్యంత పవిత్రంగా జరుపుకునే అతి ముఖ్యమైన పండుగ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని పండుగ జరుపుకోవడంతో పాఠశాల ప్రాంగణమంతా పండుగ వాతావరణంతో నిండి పోయిందన్నారు. ఇట్టి కార్యక్రమంలో పి ఆర్ టి యు తెలంగాణ జయశంకర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల శంకర్ నేత అర్జున్ శరత్ సునీత ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## హిందూ ఐక్య సంఘాల ఆధ్వర్యంలో మహాదేవ్ పూర్ బంద్ విజయవంతం



**షణ్ముఖ వెలుగు మహాదేవ్ పూర్ ప్రతినిధి ఆగస్టు 17:** మహాదేవ్ పూర్ మండల కేంద్రంలో హిందూ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో బంగ్లాదేశ్ లో హిందువులపై హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ హిందువులకు మద్దతుగా మహాదేవ పూర్ బందు కు పిలుపునిచ్చారు. బందు కు స్వచ్ఛందంగా సహకరించిన మహాదేవ పూర్ గ్రామ వ్యాపార సంస్థలకు విద్యాసంస్థలకు దుకాణదారులకు హొటల్స్ షాపింగ్ మాల్స్ కు గ్రామ ప్రజలకు అందరికి హిందూ సంఘాల ఐక్య వేదిక తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఆకుల శ్రీధర్ రామ్ టైం కి మనోజ్ వెంకటేష్ మంథని రాజేందర్ హిందూ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో నూతన అంబులెన్స్ లు ఏర్పాటు చేయాలి




**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి ఆగస్టు 17:** మెట్ పల్లి పట్టణ ప్రభుత్వ ఆసుపత్రి లో నూతన అంబులెన్స్ ఏర్పాటు చేయాలని అంబులెన్స్ డ్రైవర్లకు సరైన సౌకర్యాలు కల్పించాలని అంబులెన్స్ పార్కింగ్ చేయడానికి సరైన స్థలం కేటాయించాలని ఆసు పత్రిలో అసంపూర్తిగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని అంబులెన్స్ సిబ్బంది కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం ను కలిశారు ఈ సందర్భంగా జెట్టి లింగం మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు ద్వారా వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకువెళ్లి మీ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# జమ్మికుంటలో కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం



**షణ్ముఖ వెలుగు జమ్మికుంట ప్రతినిధి ఆగస్టు 17:** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద పట్టణ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .బస్సులో ప్రయాణించే మహిళలను కించ పరిచేలా వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. రాష్ట్ర కమిటి డిసిసి ఇచ్చిన పిలుపు మేరకు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంఛార్జి ఒడితల ప్రణవ్ బాబు నేతృత్వంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు నిరసన కార్యక్రమ చేపట్టామన్నారు. ప్రజలు ఓడించి బుద్ధి చెప్పినా ఇంకా బీఆర్ఎస్ నేతల తీరు మారలేదని విమర్శించారు. బస్సులో ఉచితంగా ప్రయాణిస్తున్న మహిళలకు బస్సులు పెంచి బ్రేక్ డ్యాన్సులు రికార్డింగ్ డ్యాన్సులు చేసుకోమనండి అన్న కేటీఆర్ వ్యాఖ్యలపై ఆమె మండి పడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తే బీఆర్ఎస్ నాయకులు చూసి ఓర్వలేక పోతున్నారని అందుకే ఇలా వారి మనోభావాలు దెబ్బతినేలా కించ పరిచేలా వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటన్నారు. మహిళలను కించపరిచిన కేటీఆర్ వెంటనే బేషరతుగా తెలంగాణ రాష్ట్రంలోని మహిళలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సాయిని రవి జిల్లా ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు మాను పాటి సూర్య పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్రం సతీష్ రెడ్డి నాయకులు చిట్యాల శంకర్ పాపి రెడ్డి లింగారెడ్డి మండ అశోక్ గౌడ్ ముద్దమల్ల రవి చిన్నింటి నాగేంద్ర పాతకాల అనిల్ పంజాల అజయ్ బోనగిరి ప్రశాంత్ మహిళా నాయకులు తోట స్వప్న బుర్ర వాణి పాత లావణ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముజాహిద్ హుస్సేన్ ను సన్మానం చేసిన జమ్మికుంట మైనారిటీ నాయకులు

**– గుల్జార్ మస్జిద్ కమిటీ అధ్యక్షుడు ఎం ఏ హుస్సేన్**


**– ఖాదర్ హలీమా మజీద్ కమిటీ అధ్యక్షుడు జాకీర్ ఖాన్**

**షణ్ముఖ వెలుగు జమ్మికుంట ప్రతినిధి ఆగస్టు 17** శనివారం రోజు జమ్మికుంట పట్టణంలో మహమ్మదీయ ఖురేషి హలీమా కమ్యూనిటీ హాల్లో జరిగిన జమ్మికుంట పట్టణం మధ్య అధ్యక్షుల సభ అధ్యక్షులుగా జమ్మికుంట పట్టణం మహమ్మదీయ ఖురేషి మజీద్ అధ్యక్షులు మొహమ్మద్ జాకీర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుజురాబాద్ జామి మస్జిద్ ఈద్గా ఖబరస్థాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ కార్యక్రమానికి హాజరైనప్పుడు జమ్మికుంట రైల్వే గేట్ మస్జిద్ అధ్యక్షులు మొహమ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన హుజురాబాద్ జామే మస్జిద్ ఈద్గా ఖబర్స్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు గా 5 సారీ మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ భారీ మెజార్టీ తో గెలిచిన సందర్భంగా మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ కు పిలిపించి భారీ ఎత్తున శాలువాలతో పుష్పగుచ్ఛాలు పూలదండలతో మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ కు సన్మానం చేసి స్వీట్లు తినిపించి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ముస్లింలను ఉద్దేశించి మాట్లాడుతూ హుజురాబాద్ డివిజన్ లో ముస్లింలకు సంబంధించిన ఏమైనా సమస్యలు కానీ మసీదులకు సంబంధించిన ముస్లిం కబ్రస్థాన్ స్థానాలకు సంబంధించిన ఈద్గాలకు సంబంధించిన ఏదైనా భూమి విషయాలు గానీ ఏదైనా ఇబ్బందుల్లో ఉన్నచో నన్ను సంప్రదించవచ్చు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ వారికి సందర్భంగా హామీ ఇచ్చారు నాకు జమ్మికుంట పట్టణంలో పిలిపించి నాకు ఇంత భారీ ఎత్తున సన్మానం చేసినందుకు మీ అందరికీ నా యొక్క కృతజ్ఞతలు తెలియజేశారు కొన్ని సంవత్సరాల నుండి జమ్మికుంట పట్టణంలో ఉన్న మసీద్ అధ్యక్షులు మొహమ్మద్ హుస్సేన్ మహమ్మద్ జాకీర్ లకు కూడా ఉద్దేశించి మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలో ఉన్న ముస్లింల సమస్యల పరిష్కారం కొరకు కొన్ని సంవత్సరాలుగా మీరు పని చేస్తున్నందుకు మీకు కూడా అభినందనలు తెలియజేస్తూ వారి ఇద్దరినీ కూడా శాలువాలతో పుష్ప గుచ్ఛాలతో మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ వారి చేతుల మీదుగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు మహమ్మద్ అబ్దుల్ రషీద్, మహమ్మద్ దావూద్ అబ్దుల్ ఫహీబ్ మహమ్మద్ రియాజ్ మహమ్మద్ ఫరీద్ మహమ్మద్ జాకీర్ మహమ్మద్ అక్బర్ షేక్ సాదిక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు,




## పశ్చిమ బెంగాల్ లో శాంతి భద్రతలు క్షీణించాయి

# మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలి



**షణ్ముఖ వెలుగు తిరుమలాయపాలెం ప్రతినిధి ఆగస్టు 17:** పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో అర్జీ కార్ ప్రభుత్వ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న వైద్యురాలు పై అత్యాచారం చేసి హత్య చేసిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు ఎఐపికెఎంఎస్ డిమాండ్ చేశారు అమ్మాయిపై అత్యాచారం జరిగినా హత్య చేసినా కళాశాల ప్రిన్సిపాల్ నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదని సెమినార్ హాల్ లో జూనియర్ వైద్యురాలి పై అత్యంత పాశవికంగా దాడి చేస్తుంటే ఆసుపత్రిలో ఉన్న వారికి తెలియకపోవడం యాజమాన్యం ఆలస్యంగా స్పందించడం పై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు వైద్యురాలి మృతదేహం రోడ్డు పక్కన ఏమి దొరకలేదని ఆస్పత్రి సూపరింటెండెంట్ లేదా వైద్య కళాశాల ప్రిన్సిపల్ ఎందుకు స్పందించలేదు ఎందుకు నిర్లక్ష్యం చేశారు అనే విషయం అనేక అనుమానాలకు దారి తీస్తున్న పరిస్థితి. ఈ సంఘటనపై దేశవ్యాప్తంగా వైద్యులు నిరసన తెలుపుతున్న పరిస్థితి ఉన్నప్పటికి కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి కూడా సకాలంలో స్పందించకుండా ఆలస్యంగా స్పందించడం దేనికి నిదర్శనమని ఈ దేశంలో ఆడపిల్లల పట్ల వీళ్లకున్న చిత్తశుద్ధి ఇదేనా అని ప్రశ్నించారు. రోజుకు ఒకపక్క దేశంలో ఆడపిల్లలపై చిన్నపిల్లల దగ్గర నుంచి పండు ముసలి వరకు అత్యాచారాలు హత్యలు జరుగుతూనే ఉన్నాయని అయినా ప్రభుత్వాలు అధికారులు ఎందుకు స్పందించడం లేదని అన్నారు ఆడపిల్లల రక్షణకై అతి కఠినమైన చట్టాలను ఎందుకు తీసుకురావడం లేదని అన్నారు. వైద్యురాలు కుటుంబానికి న్యాయం చేయాలని 10 కోట్ల రూపాయల ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. పశ్చిమ బెంగాల్లో మహిళ ముఖ్యమంత్రిగా ఉండి కనీసం మహిళలని కాపాడలేని పదవుల ఎందుకని వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బెంగాల్ ఆరోగ్య శాఖ మంత్రి. హెూం శాఖ మంత్రులు బాధ్యత రహితంగా ఉన్నారని తక్షణమే రాజీనామా చేసి ఆ కుటుంబానికి న్యాయం చేయాలని తిమ్మిడి హనుమంతరావు డిమాండ్ చేశారు

## మెట్ పల్లి ప్రభుత్వాసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ గౌతమ్ రెడ్డి

**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి ఆగస్టు 17:** మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని అడిషనల్ కలెక్టర్ గౌతమ్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులకు సరైన వైద్యం అందుతుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు ఓపీల గురించి ఆరా తీశారు. ప్రజలకు వైద్యులు అందుబాటులో ఉండి రోగులకు సరియైన చికిత్స అందిస్తున్నారా సరైన సౌకర్యాలు ఉన్నాయా అని ఆరా తీశారు. ఆరోగ్య శ్రీ నిధుల గురించి ఆరా తీశారు ఇటీవల జగిత్యాల కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంగా శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను సూచించినట్లు తెలియజేశారు. సీజనల్ వ్యాధులు వ్యాపిస్తుండడంతో తప్పనిసరిగా అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని వైద్యులు కూడా అందుబాటులో ఉండాలని ఆస్పత్రి చుట్టుప్రక్కల పారిశు ధ్యం పాటించాలని అలాగే శానిటేషన్ పై దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. వారి వెంట జిల్లా డిఎంహెచ్ఓ అధికారులు మున్సిపల్ కమిషనర్ మోహన్ మున్సిపల్ సానిటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రుణ మాఫీ పేరిట రైతులను మోసం చేసిన రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలి

**– లోక బాపు రెడ్డి మార్క్ ఫెడ్ మాజీ చైర్మెన్ బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి**

**షణ్ముఖ వెలుగు కథలాపూర్ ప్రతినిధి ఆగస్టు 17:** జగిత్యాల జిల్లా కథలాపూర్ మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి లోక బాపు రెడ్డి మాట్లాడుతూ రైతులను మోసం చేసిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ పేరిట భూటకపు నాటకం ఆడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తప్పకుండా రైతులు సమయం వచ్చినప్పుడు బుద్ధి చెప్తారని అన్నారు,రాష్ట్రంలో 46 లక్షల మంది రైతులు రూ 31 వేల కోట్ల రుణాలు తీసుకుంటే కేవలం 20 లక్షల మందికి రుణమాఫీ చేస్తూ రేవంత్ సర్కార్ చేతులు దులుపు కున్నదని విమర్శించారు ఎస్ ఎల్ బి సి లెక్కల ప్రకారం రాష్ట్రంలో రైతులు తీసుకున్న పంట రుణాలు రూ 49,500 వేల కోట్లు తదనంతరం కేబినెట్ లెక్క తేల్చింది రూ 31,000 వేల కోట్లు కానీ ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో రైతు రుణమాఫీ కి కేటాయించింది కేవలం రూ 26000 వేల కోట్లు చివరికి రైతులను మోసం చేసి ఇప్పటివరకు మూడు విడతల్లో కలిపి రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతు రుణమాఫీ కింద మాఫీ చేసింది రూ 17933 వేల కోట్లు మాత్రమే అంటే కేబినెట్ లెక్క తప్పు బడ్జెట్ లో కేటాయించింది తక్కువ సగం కు సగం కూడా అర కొర కొర్రీలు తో రాష్ట్రం లోని లక్షలాది మందికి అందని రుణమాఫీ .బీఆర్ఎస్ సర్కార్ లక్ష రూపాయల రుణ మాఫికే 36.68 లక్షల రైతులకు మాఫీ చేస్తే ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ సర్కార్ రూ 2 లక్షల మాఫీకి 22.37 లక్షల మందికి మాత్రమే మాఫీ చేసింది దీనిని రైతులు గమనించాలన్నారు... రైతులను తప్పుదోవ పట్టించి అబద్ధపు హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రజలు గుణపాఠం తప్పకుండా చెబుతారని తెలిపారు ఈ కార్యక్రమంలో వారి వెంట కథలా పూర్ మండల మాజీ జడ్పీటీసీ నాగం భూమయ్య ,మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ వర్ధినేని నాగేశ్వర్ రావు గుండారపు సౌజన్య గంగాధర్ మాజీ వైస్ చైర్మన్ నాంపెల్లి లింబాద్రి,సోమా దేవేందర్ ,మాజీ ఎంపీటీసీ మల్యాల రమేష్,మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండీ రఫీ,మాజీ సర్పంచ్ జావిడి ప్రతాప్ రెడ్డి పాక్స్ తిప్పి రెడ్డి శ్రీకాంత్ పార్టీ మండల శాఖ మాజీ అధ్యక్షులు కల్లెడ శంకర్ జావిడి తిరుపతి,రొక్కం తిరుపతి రెడ్డి,ముస్కు శ్రీనివాస్,గడ్డం శేఖర్ రెడ్డి పురుకటపు గంగారెడ్డి,పురుకుటపు సంతోష్ తీరు జానీ పలువురు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మున్నూరు కాపు జిల్లా అధ్యక్షుడు చెదలు సత్యనారాయణ కు ఘన స్వాగతం పలికిన బుగ్గారం మండల మున్నూరు కాపులు





**షణ్ముఖ వెలుగు వెలుగు కథలాపూర్ ప్రతినిధి ఆగస్టు 17** :ఇటీవలే జరిగిన జగిత్యాల జిల్లా మున్నూరు కాపు జిల్లా అధ్యక్ష ఎన్నికలలో ఘన విజయం సాధించిన చెదలు సత్యనారాయణ అమిరిశెట్టి మల్లారెడ్డి పుప్పాల రాజేష్ జక్కు లింగారెడ్డి లకు బుగ్గారం మండలం మున్నూరు కాపులు ఘన స్వాగతం పలికారు గ్రామంలో గల రైతుల చిహ్నం అయిన ఎడ్లు నాగలి రైతు విగ్రహం నుండి సైకిల్ మోటార్ ర్యాలితో స్థానిక పోచమ్మ తల్లి అమ్మవారు ఆలయం వరకు ఊరేగింపు గా వెళ్లి అక్కడ ఎడ్ల బండి తో ఆలయం చుట్టు ఒక ప్రదక్షిణ చేశారు కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం సభ్యులు అధ్యక్షులు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ కుల అభివృద్ధికి అందరూ పని చేయాలన్నారు కుల ఐక్యతను చాటాలని మున్నూరు కాపు కులాన్ని ఒక శక్తి లా తిర్చిదిద్దాలని పిలుపునిచ్చారు అందరూ ఏక తాటిపై నడవాలని కోరారు ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం సభ్యులు అధ్యక్షులు యువకులు తదితరులు పాల్గొన్నారు


## ఆందోళన విరమించండి..

**సమస్యల పరిష్కారానికి కమిటీని ఏర్పాటు చేస్తాం : వైద్యులకు కేంద్రం విజ్ఞప్తి**




పశ్చిమ బెంగాల్ రాష్ట్రం కోల్‌కతాలోని ఆర్‌జీ కార్ మెడికల్ కళాశాలలో 31 ఏళ్ల ట్రైనీ వైద్యురాలిపై అత్యాచారం, హత్య ఘటన దేశ వ్యాప్తంగా తీవ్ర దుమారం రేపుతోంది. ఘటనను నిరసిస్తూ గత ఎనిమిది రోజులుగా వైద్యులు పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతున్నారు. విధులను బహిష్కరించి బాధిత వైద్యురాలికి న్యాయం చేయాలంటూ డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా ఈ ఘటనను నిరసిస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపు మేరకు ఇవాళ 24 గంటల పాటు వైద్యులు సమ్మెకు దిగారు. దీంతో దేశవ్యాప్తంగా వైద్య సేవలు నిలిచిపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం స్పందించింది. నిరసన చేస్తున్న వైద్యులు తక్షణమే ఆందోళన విరమించాలని కోరింది. వైద్యులు, ఇతర సిబ్బంది భద్రత కోసం ఓ కమిటీని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చింది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ శనివారం ఓ ప్రకటన విడుదల చేసింది. వైద్య వృత్తిలో ఉన్నవారి భద్రతకు తీసుకోవాల్సిన చర్యలపై కమిటీకి సలహాలు, సూచనలు ఇవ్వొచ్చని తెలిపింది. ప్రస్తుతం డెంగ్యూ, మలేరియా కేసులు పెరుగుతున్న దృష్ట్యా ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఆందోళన విరమించి వెంటనే విధుల్లోకి చేరాలని విజ్ఞప్తి చేసింది.

## ముడా కుంభకోణం బీజేపీ కుట్ర.. సీఎం రాజీనామా చేసే ప్రసక్తే లేదు



ముడా కుంభకోణం కేసులో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పై విచారణకు ఆ రాష్ట్ర గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్ అనుమతించడంతో సిద్ధరామయ్య తన పదవికి రాజీనామా చేస్తారనే అంచనాలు జోరందుకున్నాయి. అయితే ఈ ఊహాగానాలను కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కొట్టిపారేశారు. సీఎం సిద్ధరామయ్య ఎట్టి పరిస్థితుల్లో సీఎం పదవికి రాజీనామా చేయబోరని డీకే స్పష్టం చేశారు. కర్ణాటక క్యాబినెట్ అంతా ఆయనకు మద్దతుగా ఉన్నదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ కూడా సిద్ధరామయ్యకు అండగా ఉందని అన్నారు. ముడా కుంభకోణం బీజేపీ కుట్ర అని డీకే ఆరోపించారు. గవర్నర్ కార్యాలయం బీజేపీ కార్యాలయంలా మారిపోయిందని మండిపడ్డారు. కేంద్ర దర్యాప్తు సంస్థలతోపాటే గవర్నర్ వ్యవస్థను కూడా నరేంద్ర మోదీ ప్రభుత్వం దుర్వినియోగం చేస్తున్నదని డీకే శివకుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్టం తమకు రక్షణ కల్పిస్తుందనే నమ్మకం తమకు ఉన్నదని చెప్పారు. రాజకీయంగా, చట్టబద్ధంగా తాము ఈ కుట్రను ఎదుర్కొంటా మని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎక్కడ అధికారంలో ఉంటే.. అక్కడ గవర్నర్‌లు ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ కుట్రలను తాము సాగనివ్వబోమని చెప్పారు.

## డీఎల్‌ఎఫ్ మాల్‌కు బాంబు బెదిరింపు.. జనం బెంబేలు




**న్యూఢిల్లీ:** నొయిడా లోని డీఎల్‌ఎఫ్ మాల్ లో బాంబు పెట్టినట్టు గుర్తుతెలియని వ్యక్తుల నుంచి బెదిరింపు మెయిల్ రావడం శనివారం ఉదయం తీవ్ర కలకలం సృష్టించింది. సమాచారం అందిన వెంటనే పోలీసు టీమ్, అగ్నిమాపక దళాలు, డాగ్ స్క్వాడ్ హుటాహుటిన అక్కడకు చేరుకుని మాల్స్‌లోని విజిటర్లు, సిబ్బందిని సురక్షితంగా బయటకు తరలించారు. సినిమా స్క్రీనింగ్‌ను మధ్యలోనే నిలివేసి అనంతరం క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు.

**బాంబు బెదిరింపు కాదు, మాక్ డ్రిల్...**

కాగా, ఢిల్లీ–ఎన్‌సీఆర్‌లోని పలు షాపింగ్ మాల్స్‌కు బాంబు బెదిరింపులు వచ్చాయన్న వార్తలపై నొయిడా పోలీసులు వివరణ ఇచ్చారు. ఎలాంటి బాంబు బెదిరింపులు రాలేదని, రెగ్యులర్‌గా జరిపే సెక్యూరిటీ డ్రిల్స్ జరిపామని నొయిడా డీసీపీ రామ్ బదన్ సింగ్ తెలిపారు. డీఎల్‌ఎఫ్ మాల్‌లో ఈ సెక్యూరిటీ డ్రిల్ జరిపినట్టు ఆయన చెప్పారు. పెద్ద ఏరియాల్లో ఇలాంటి సెక్యూరిటీ డ్రిల్స్ జరపడం వల్ల ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగక్కుండా చూడవచ్చని, తాము జరిపిన మాక్ డ్రిల్స్‌లో అగ్నిమాపక సిబ్బంది, డాగ్ స్క్వాడ్, పోలీసు టీమ్‌లు పాల్గొన్నట్టు వివరించారు. ఢిల్లీ–ఎన్‌సీఆర్‌లోని డీఎల్‌ఎల్ మాల్ ఆఫ్ ఇండియాలో ఒక మల్టీప్లెక్స్ సినిమా హాల్, ఎంటర్‌టైన్‌మెంట్ జోన్, ఫుడ్ జోన్ తదితర మాల్స్ ఉన్నాయి. లీడింగ్ బ్రాండ్ హౌస్‌లు, ఫుట్ వేర్, స్పోర్ట్ వేర్, సెలూన్లు వంటి దుకాణాలు సైతం ఉన్నాయి. కాగా, ఢిల్లీలోని డీఎల్‌ఎఫ్ ప్రోమేనేడ్, గురుగావ్‌లోని ఆంబియన్స్ మాల్‌కు కూడా శనివారంనాడు బాంబు బెదిరింపు కాల్స్ రావడంతో పోలీసులు, బాంబ్ స్క్వాడ్ అక్కడకు చేరుకుని మాల్స్‌లోని జనాలను సురక్షితంగా బయటకు పంపించారు. తనిఖీలు చేపట్టారు.

# సాహసమే ఊపిరిగా..



**తుంగభద్ర డ్యాం గేట్‌కు స్టాప్‌లాగ్ బిగించడంలో అధికారుల పట్టుదల**

**బళ్లారి(బెంగళూరు):** తుంగభద్ర జలాశయం 19వ గేటుకు స్టాప్‌లాగ్ బిగించేందుకు ఇంజనీయర్లు, కార్మికులు ఏమాత్రం విశ్వాసం సన్నగిల్లకుండా సాహసం చేస్తున్నారు. శుక్రవారం ఉదయం నుంచి స్టాప్‌లాగ్ బిగించేందుకు అనేక అడ్డంకులు ఎదురయినా ఫస్ట్ ఎలిమెంట్‌ను స్పిల్‌వే మీదకు భద్రంగా చేర్చారు. ఓ పక్క డ్యాం గేట్లద్వారా నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. కొత్తగా తయారు చేసిన స్టాప్‌లాగ్ బిగించేందుకు గోడకు ఉండే ఒక లాక్ అడ్డు వచ్చింది. దాన్ని తొలగిస్తే గేట్లు గోడలు దెబ్బతినిపోతాయి. ఇందుకు ఇంజనీయర్లు కొత్త ఆలోచన చేశారు. స్టాప్‌లాగ్‌ను పైనుండి గేటు గాడిలో అమర్చాలని నిర్ణయించుకున్నారు. గేటుకు ఉండే కౌంటర్ వెయిట్‌ను కిందకు దించేశారు. పైన ఉండే హొూస్టుప్లాట్‌ఫారం తొలగించారు. ఈరెండు తొలగించేందుకు రాత్రి వరకూ సమయం పట్టింది. ఇక రాత్రి స్టాప్‌లాగ్‌ను దించేందుకు పనులను ప్రారంబించారు. ఒక వైపు తేలిక పాటి జల్లులు కురుస్తున్నాయి. అయినా ఇంజనీయర్లు ఏమాత్రం పట్టు సడలించుకోకుండా పనులు చేశారు. హొూస్టుప్లాట్ ఫారం బరువు 32 టన్నులు ఉండగా, కౌంటర్ వెయిట్ గేటు తూకం 40 టన్నులు ఉంది. ఈ రెండూ కిందకు దించేశారు. నూతనంగా తయారు చేసిన స్టాప్‌లాగ్ ఒక్కక్కటి 12 నుండి 13 టన్నులు బరువు ఉంటుంది. శుక్రవారం రాత్రి ఎంత సమయం అయినా స్టాప్‌లాక్ బిగించాలనే పట్టుదలతో ఇంజనీయర్లు కృషిచేశారు. ఎట్టకేలకు రాత్రి పదిగంటలకు విజయం సాధించారు. ఫస్ట్ ఎలిమెంట్‌ను దాని స్థానంలోకి చేర్చారు. ఇంకా నాలుగు భాగాలను గేట్ స్థానంలో బిగించాల్సి ఉంది. ఆ దిశగా పనులు సాగుతున్నాయి. సీడబ్ల్యూసీ అధికారులు, ఏపీ, కర్ణాటక మంత్రులు, ముఖ్యమంత్రులు జరుగుతున్న పనుల గురించి ఆరాతీస్తున్నారు. పనులు చేసే సమయం లో ఊహించని ప్రమాదం సంభవిస్తే చికిత్స చేయడం కోసం వైద్యులు, అంబులెన్సులను అక్కడే మొహరించారు.

## అమెరికా స్టోర్‌లో కాల్పులు..

## భారత సంతతి వ్యక్తి మృతి

**న్యూఢిల్లీ / వాషింగ్టన్:** అమెరికాలో నివసిస్తున్న భారత సంతతి వ్యక్తి కాల్పుల్లో మరణించాడు. ఆయన స్టోర్‌లో దోపిడీకి ప్రయత్నించిన యువకుడు గన్‌తో కాల్పులు జరిపాడు. మృతుడ్ని 36 ఏళ్ల మైనాంక్ పటేల్‌గా గుర్తించారు. నార్త్ కరోలినాలో ఈ సంఘటన జరిగింది. 2580 ఎయిర్‌పోర్ట్ రోడ్‌లో టొబాకో హౌస్ పేరుతో కన్వీనియన్స్ స్టోర్‌ను పటేల్ నిర్వహిస్తున్నాడు. మంగళవారం ఉదయం అతడి స్టోర్‌లో కాల్పులు జరిగినట్లు పోలీసులకు సమాచారం అందింది. వారు వెంటనే అక్కడకు చేరుకున్నారు. కాల్పుల్లో తీవ్రంగా గాయపడిన పటేల్‌ను రెండు హాస్పిటల్స్‌కు తరలించినప్పటికీ ఫలితం లేకపోయింది. చికిత్స పొందుతూ అతడు చనిపోయాడు. కాగా, సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించిన పోలీసులు ఒక యువకుడు పటేల్‌పై కాల్పులు జరిపినట్లు గుర్తించారు. మైనర్ బాలుడ్ని కస్టడీలోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. స్టోర్‌లో దోపిడీ కోసమే పటేల్‌పై కాల్పులు జరిపి ఉంటాడని అనుమానిస్తున్నారు. పటేల్ హత్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు కాల్పుల్లో పటేల్ మరణించిన విషయం తెలుసుకున్న అతడి కస్టమర్లు విచారం వ్యక్తం చేశారు. బుధవారం అతడి షాపు వద్ద నివాళి అర్పించారు. 'మైక్'గా పిలుచుకునే పటేల్ ఉదారమైన, దయగల వ్యక్తి అని పేర్కొన్నారు. పటేల్ భార్య గర్భవతి కాగా, ఐదేళ్ల కుమార్తె కూడా ఉన్నది.

## 43 మంది డాక్టర్లపై మమత సర్కార్ బదిలీ వేటు

**కోల్‌కతా:** ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీ అండ్ హాస్పిటల్‌లో మహిళా ట్రైనీ డాక్టరుపై అత్యాచారం, హత్య ఘటనకు సంబంధించి దేశవ్యాప్తంగా నిరసనలు కొనసాగుతున్న నేపథ్యంలో పశ్చిమబెంగాల్ ప్రభుత్వం అనూహ్య చర్యకు దిగింది. సుమారు 43 మంది డాక్టర్లను బదిలీ చేస్తూ శనివారంనాడు ఆదేశాలు జారీ చేసింది. ఈమేరకు ఆరోగ్య శాఖ నుంచి డాక్టర్ల బదిలీ నోటిఫికేషన్ వెలువడిన వెంటనే వైద్యవర్గాలు, విపక్ష పార్టీల నుంచి విమర్శలు వెల్లువెత్తాయి. ఏకకాలంలో పెద్దఎత్తున వైద్యులను బదిలీ చేయడం ప్రభుత్వ ప్రతీకార ధోరణకి నిదర్శనమని ఆరోపించాయి. మెడికల్ స్టూడెంట్లు, జూనియర్ వైద్యులు చేపట్టిన నిరసన ఉద్యమంలో పాల్గొన్నందుకు శిక్షగానే 43 మంది వైద్యులను బదిలీ చేశారని, ఈ చర్యను తాము ఖండిస్తున్నామని యూనైటెడ్ డాక్టర్స్ అసోసియేషన్ (యూడీఎఫ్ఏ) ప్రకటించింది. వైద్యుల బదిలీలు పూర్తిగా అన్యాయమని పేర్కొంది. హత్యాచార ఘటనలో బాధితురాలికి న్యాయం, వైద్యుల భద్రత కల్పించాలని కోరుతూ తాము చేస్తున్న డిమాండ్లపై వెనక్కి తగ్గేది లేదని తెలిపింది.

**బీజేపీ ఖండన**

కాగా, ట్రైనీ డాక్టర్ హత్యాచార ఘటనలో న్యాయం జరగాలని గళం విప్పినందుకు ప్రతిగానే 43 మంది వైద్యులను రాష్ట్ర ప్రభుత్వ బదిలీ చేసిందంటూ బీజేపీ జాతీయ ప్రతినిధి షెహజాద్ పూనావాలా తప్పుపట్టారు. ఈ ఘటనకు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిని కోల్‌కతా పోలీసులు బెదిరిస్తున్నారని ఆయన ఆరోపించారు. బాధితురాలికి న్యాయం జరగాలని దేశంలోని ప్రతి ఒక్కరూ డిమాండ్ చేస్తుంటే, న్యాయం జరిపించడానికి బదులుగా తృణమూల్ ప్రభుత్వం రేపిస్టులను కాపాడుతోందని తప్పుపట్టారు. టీఎంసీ అంటే 'తాలిబాన్ ముఝే చాహియే' అని ఆయన అభివర్ణించారు.

## పలు దేశాల్లో మంకీపాక్స్ కలకలం

ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో మంకీపాక్స్ కలకలం రేపుతోంది. ముఖ్యంగా ఆఫ్రికా దేశాల్లో మంకీపాక్స్ తీవ్రత అధికంగా ఉంది. ఈ వైరస్ అన్ని దేశాల్లో కలిపి ఇప్పటివరకు 15,600 మందికి సోకగా.. అందులో 537 మంది ప్రాణాలు కోల్పోయారు. మరణించిన వారిలో 96 శాతం మంది కాంగో దేశానికి చెందిన వారే ఉన్నారు. ఇటీవల పాకిస్థాన్‌లో కూడా మంకీపాక్స్ కేసు నమోదైంది. దాంతో భారత్ అప్రమత్తమైంది. ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా కేంద్ర ఆరోగ్య శాఖ సమీక్షా సమావేశం నిర్వహించింది. ఆరోగ్యమంత్రి జేపీ నడ్డా సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో దేశంలో మంకీపాక్స్ ప్రవేశించే అవకాశాలపై చర్చించారు. అదేవిధంగా ఒకవేళ మంకీపాక్స్ వస్తే దాన్ని అడ్డుకోవడం ఎలా, ఎలాంటి జాగ్రత్త చర్యలు తీసుకోవాలి..? అనే అంశాలు కూడా ఈ సమావేశంలో చర్చకు వచ్చాయి.

## నిర్మాణంలో ఉండగా మూడోసారి కూలిన వంతెన

**పాట్నా:** బీహార్‌లో పాత వంతనెలు, నిర్మాణంలో ఉన్న వంతెనలు వరుసగా కుప్పకూలిన ఘటనలు ఇటీవల బెంబేలెత్తిం చగా, తాజాగా అగువనీ ఘాట్–సుల్తాన్ గంజ్ మధ్య నిర్మాణంలో ఉన్న వంతెనలోని ఒక భాగం శనివారం ఉదయం కుప్పకూలింది. నిర్మాణంలో ఉన్న ఈ వంతెనలోని వివిధ భాగాలు కుప్పకూలడం వరుసగా ఇది మూడోసారి. రోడ్ కన్‌స్ట్రక్షన్ డిపార్ట్‌మెంట్ (ఆర్‌సీడీ) అధికారుల సమాచారం ప్రకారం, ఈ వంతెనలోని కొంతభాగం 2023 జూన్ 5 న కుప్పకూలి గంగానదిలో కొట్టుకుపోయింది. ఇదే వంతెనలోని మరి కొంత భాగం 2022 ఏప్రిల్‌లో కుప్పకూలింది. తాజాగా, నెంబర్ 9-10 స్తంభాల మధ్య భాగం కూలిపోయింది. రూ.1710 కోట్ల నిర్మాణ వ్యయంతో ఎస్‌పీ సింగ్లా కన్‌స్ట్రక్షన్ లిమిటెడ్ ఈ వంతెన నిర్మాణం జరుపుతోంది.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com